ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం 03 సెప్టెంబరు 2024 | పేజీలు : 5

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

### ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/బీబీనగర్:** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరము లాంటిదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన పేదలకు మంజూరైన 88 చెక్కులను అదేవిధంగా 23 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.శ్రీధర్, ఎంపీడీవో కే.శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగళి రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, పాల్గొన్నారు.

# సాగర్ రిజర్వాయర్‌కు పోటెత్తుతున్న భారీ వరద..

### ★ఎడమ కాలువకు ఆగిన నీటి విడుదల



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సోమవారం సాయంత్రం 6 గంటల వరకు శ్రీశైలం నుంచి ఇంకా భారీగా 540656 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతూఉడటంతో 26 గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. 20 గేట్లను 15 అడుగులు, 6 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 503268 క్యూసెక్కుల నీటిని క్రస్ట్ గేట్ల ద్వారాఅవుట్ ఫ్లో గా దిగువకు విడుదల చేస్తున్నారు. ఇంకా కొన్ని రోజుల వరకు శ్రీశైలం నుంచి భారీ వరద కొనసాగవచ్చని వరద ప్రవాహం ఇదేవిధంగా ఉంటే 26 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. అయితే ఎగువ ప్రాంతంలో ఎడమ కాలువకు గండి పడటంతో నీటి విడుదల కొనసాగింపు ఆపేసామని అధికారులు తెలిపారు.

**రిజర్వాయర్ సమాచారం :** నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను 586.80 అడుగులు గా ఉండి, నీటి నిల్వ 312.0450 టీఎంసీలకు గాను 304.4680 గా ఉన్నది. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 28644 క్యూసెక్కులు,కుడి కాలువ ద్వారా 6324 క్యూసెక్కులు,ఎస్ఎల్బీసీ ఏఎమ్ఆర్పి ద్వారా1800,క్యూసెక్కులు లోలెవెల్ కెనాల్ వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే ఎడమ కాలువద్వారా ఎటువంటి నీటి విడుదలను కొనసాగించడం లేదు. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో గా 540656 క్యూసెక్కు ల నీరు వచ్చి చేరుతూఉండగా ఇదే మొత్తాన్ని అవుట్ ఫ్లో గా దిగువ విడుదల చేస్తున్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అందరి బాధ్యత



### ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు

### తుఫాన్ బాధితులను ఆదుకుంటాం

### సూర్యాపేట జిల్లా సమీక్ష సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** వరద సమయంలో బురద రాజకీయాలు చేయవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి పక్ష పార్టీలను కోరారు. ఆదపలో ఉన్నవారిని ఆదుకోవడం అందరిపై బాధ్యత ఉందన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న ఆయన మార్గమధ్యలోని కోదాడ నియోజకవర్గం మోతె మండలం నామవరం స్టేజీ వద్ద ఓ ఫంక్షన్ హాల్‌లో తుఫాన్‌తో జరిగిన నష్టంపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోదాడ, తుంగతుర్తి శాసన సభ్యులు ఉత్తమ్ పద్మవతి, మందుల సామేల్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో పంట నష్టంతో పాటు ప్రాణ, ఆస్తి నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో 30 సెంటీమీటర్ల అతిభారీ వర్షం నమోదైందని దీంతో నష్టం భారీగా జరిగిందని చెప్పారు.

వివరాలు మొయిన్‌లో

# కుండపోత.. తీరని వ్యథ...





### వానలతో అంతా ఆగం

### ప్రాణ, ఆస్తి, పంట నష్టం...

### ఇంకా కోలుకోని సూర్యాపేట

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** తుఫాన్ ప్రభావంతో కురిసిన కుండపోత వర్షం సూర్యాపేట వాసులను తీరని వ్యథకు గురి చేసింది. వానతో జిల్లా అంత ఆగమైంది. వరదలతో ప్రాణ, ఆస్తి, పంట నష్ట భారీ స్థాయిలో జరిగింది. గత రోజుల క్రితం కురిసిన వర్షం తగ్గుముఖం పట్టినా జిల్లా ప్రజలు ఇంకా కోలుకోలేదు.

వివరాలు మొయిన్‌లో

# వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/చండూరు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని సెప్టెంబర్2 సోమవారం చండూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించారని, నిరుపేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తదితర పథకాలతో ప్రజా సంక్షేమ పాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు, వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, కొత్త వెంకటేశం మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట:** పట్టణ కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు. రైతే రాజ్యం తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జమీరొద్దిన్, నాయకులు వనం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** దివంగత నేత మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా బంగారుగడ్డలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరన్నారు. కార్యక్రమండలో బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, నాగలక్ష్మి, సక్కుబాయి, మోయిజ్, సలీం, అబ్దుల్లా, కాశయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట:** మరుపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్‌లు అన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేములకొండ పద్మ, నాయకులు రుద్రంగి రవి, పందిరి మల్లేశ్, నాగుల వాసు, వెన్న మధుసూదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నమయ్య రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



**మైనార్టీ నాయకులు సాజిత్ ఖాన్ ఆధ్వర్యంలో...**
జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి సాజిత్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీసాల ప్రసాద్, చెరుకు పెంటయ్య, రాము, ప్రసాద్, మజీద్, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాభవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,మన్సూర్ అలీ,జక్కులశంభయ్య,నాగేశ్వరరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగళి రెడ్డి ఫోటోల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, మాజీ ఎంపీటీసీలు బండారు ఆగమయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన రైతు రుణమాఫీ, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే 108, ఆరోగ్య శ్రీ, నిరు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజ్ రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టిన గొప్ప మనసున్న మారాజు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం వైయస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ భువనగిరి పట్టణం నందు విద్యానగర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం అందే విధంగా ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మేలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ పోతన ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, మాజీ కౌన్సిలర్ భాష బోయిన రాజేష్, స్థానిక కౌన్సిలర్ కోళ్ల భవాని గంగాధర్, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, యాదాద్రి జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సప్పిడి శిరీష ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ నేషనల్స్‌కు సెలక్ట్ అయిన విద్యార్థులను అభినందన



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** జూలై 11న గోల్కొండలో కేవీ స్టేట్ టోర్నమెంట్‌లో పట్టణానికి చెందిన కెవి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు అండర్ 14, 17 విభాగంలో పాల్గొనగా ఐదుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాదించారు. వారు ఈనెల 8న ఆగ్రాలో నిర్వహించే నేషనల్స్‌లో విద్యార్థినిలు ఫారిహా, యోగిత, పంజాబ్‌లో నిర్వహించే బాలుర నేషనల్స్‌లో విష్ణు, సుఫియాన్, రయాన్‌లు పాల్గొననున్నారు. నేషనల్స్‌కు సెలక్ట్ అయిన విద్యార్థులను, కోచ్ రవీందర్‌ను సోమవారం ఆర్డీవో శ్రీనివాస్‌రావు అభినందించారు. మరిన్ని మెడల్స్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## సీఎం సహాయ నిధి పేద ప్రజల పాలిట వరం



**ప్రజాపక్షం/చండూరు:** సీఎం సహాయ నిధి పేద ప్రజల పాలిట వరం అని కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చండూరు మున్సిపాలిటీలోని ఐదుగురు లబ్ధిదారుకు మంజూరైన 1లక్ష 58,500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాన నిధి ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దోటి వెంకటేశ్ యాదవ్, కోడి గిరిబాబు, డాక్టర్ కోడి శ్రీనివాసులు ,జనార్ధన్ తదితరులు పాలొన్నారు.

## సోమేశ్వరాలయంలో అన్నదానం కార్యక్రమం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** శ్రావణమాసం చివరి రోజు అమావాస్య సందర్భంగా భువనగిరిలోని పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఆర్థిక సహకారంతో పచలకట్ట సోమేశ్వర స్వామికి అన్న పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మహా అన్నదానం సుమారుగా 600 భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద దాత చెన్న స్వాతి మహేష్, గాదె శ్రీనివాస్, కొల గంగాధర్, లక్ష్మ ణ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ యాదగిరిగుట్ట మండల పరిధిలోని దాతరుపల్లి గ్రామంలో పంటలు పరిశీలించారు. అలాగే రైతులకు అధిక వానలు కురుస్తున్న కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అలాగే మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్ లేక రుణ మాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్దారణ ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో ఏఓ సుధారాణి, ఏఈఓ విరన్ కుమార్ రైతులు పాల్గొన్నారు.



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** చేనేతకు చేయూత పథకానికి రూ.90 కోట్లు ఒకేసారి విడుదల చేసి చేనేత కార్మికులకు ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచంప ల్లి మున్సిపల్ కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు, మార్కండేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ డాక్టర్ సీత సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన, చేనేత కార్మిక నాయకులు అంకం పాండు, పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షుడు రుద్ర చంద్రప్రకాష్, పలువురు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నకు చేయూత పథకం కింద 90 కోట్ల నిధులు విడుదల చేసిన సందర్భంగా సోమవారం చండూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోడి శ్రీనివాసులు, చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు ఆద్వర్యంలో నేతన్నలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు ,మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్నల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దితో ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతన్నలు రాపోలు చెరుపల్లి కృష్ణ , రాపోలు ప్రభాకర్ , తిరందాసు శ్రీను, గంజి గంగాదర్ , ఏలే చంద్రశేఖర్ , సంగెపు శ్రీను , పున్న బిక్షమయ్య , రాపోలు వెంకటేశం జూలూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/చండూరు/గట్టుప్పల :** గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికురాలు చిలుకూరి పుల్లమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ మృతురాలు కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయంను స్థానిక నాయకులచే అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్ పౌండేషన్ సభ్యులు మాదగోని వెంకటేశ్ గౌడ్, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, పున్న కిషోర్, చెరుపల్లి రమేష్, కర్నాటి గణేష్, కర్నాటి వెంకటేశం, పులిపాటి వెంకటేశం, మాదగోని సందీప్, పెద్దగోని రాములు ,శంకరయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలలోని నందనం గ్రామానికి చెందిన కొత్తపెల్లి కిష్టయ్య ఇటీవల మరణించాడు. గురువారం జరగబోయే దశ దిన కర్మ కోసం 50 కేజీల బియ్యాన్ని, తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, మొలుగు లక్ష్మ య్య మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి శ్రీశైలం, కొత్తపెల్లి నరసమ్మ, కొత్తపెల్లి మాధవి, బొడిగె బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను యాజమాన్యం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వర్షాలతో పట్టణంలోని సుందరయ్య నగర్‌లోని ఓ ఫ్యాక్టరీ ప్రహరి గోడ కూలి ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను యాజమాన్యం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నెలమట్టమైన ఇండ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరి ప్రహరి గోడ కూలడంతో 10 ఇండ్లు కూలిపోవడంతో పాటు అందులో నివసిస్తున్న ప్రజలకు కాళ్లు, చేతులు ఇరిగి గాయాలపాలయ్యారని అన్నారు. యాజమాన్యం బాధిత కుటుంబాలకు ఇండ్లు కట్టించడంతో పాటు నెల రోజులకు సరిపోను నిత్యవసర వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గాయాలైన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, ప్రభుత్వ అధికారులు తక్షణమే సహాయక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన మహాసభను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 10న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే బహుజన మహాసభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తూ క్రిమిలేయర్ విధాన్ని వ్యతిరేకిస్తూ కుల జన గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతాలు, సైదులు యాదవ్, బత్తుల వెంకన్న, మాంద్ర మల్లయ్య యాదవ్, వెంకట్ యాదవ్, బుడిగ మల్లేష్, కోడి రవి, బొడ్డు సోమరాజు, చెరుకుపల్లి లక్ష్మ ణ్, దాసరి వెంకన్న, నాగేందర్ నాయక్ పాల్గొన్నారు.

## గురుకులాలను భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ సర్కార్..



**ప్రజాపక్షం/చందంపేట:** ఎస్సి, ఎస్టి, బిసి గురుకుల పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు కనీస వసతులు, భోజన సౌకర్యాలు లేక నిజామాబాద్ ఎస్టి గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం పెట్టి వారిని అస్వస్థకు గురికావడం జరిగిందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్‌రెడ్డి పాలనలో గురుకులాలలో ఉపాధ్యాయులు బీర్లు తాగడం, విద్యార్థులకు పురుగుల అన్నం పెట్టడం, ఎలుకలు కరవడం, కులాల పేరుతో ఉపాధ్యాయులు విద్యార్థులను దూషించడం మత్రమే జరుగుతుందని తక్ష ణమే అట్టి ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చందంపేట మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు అందుగుల సైదులు డమాండ్ చేశారు.

## పేదల సంక్షేమం బిజెపి లక్ష్యం..



**ప్రజాపక్షం/డిండి:** ప్రధాని మోదీ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం బిజెపి పనిచేస్తుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి డిండి మండల సభ్యత్వ నమోదు కార్యశాల సమావేశంను కందుకూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణలు హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేది వరకు రాష్ట్రంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. నాయకులు సమన్వయంతో పనిచేసి మండలంలో అధిక సభ్యత్వాలు చేయాలని అన్నారు. ప్రతి బూతులో 200లకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి నల్గొండ జిల్లాలో డిండి మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, వార్డు మెంబర్లుగా గెలిపించుకునేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బర్పటి కొండల్, రాఘవేంద్ర, రామకృష్ణ, రాజు, శ్రీను, సాయి, ఆంజనేయులు, వెంకటేష్, నరేష్, సురేష్, అంజి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కృష్ణ భగవాన్ ఊరేగింపు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వైభవంగా శ్రీ కృష్ణ భగవాన్ ప్రతిమ ఊరేగింపు సోమవారం మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక నల్గొండ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డిలు హాజరై స్వామివారి పల్లకిని మోసి కాయ కర్పూరం సమర్పించారు. స్వామి వారి ఊరేగింపు మల్లేపల్లి పురవీధుల గుండా అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ఫల పుష్పాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక దామోర నల్గొండ ఉత్సవ కమిటి నిర్వాహకులు ఆంజనేయులు, పగిడిమర్రి వెంకటేష్, మేకల శ్రీనివాసులు, చంద్రమౌళి, చక్రదర్, రంగారెడ్డి, మమత, పార్వతమ్మ, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి హరికృష్ణ జయంతి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** చైతన్య రథ సారధి, దివంగత నేత నందమూరి హరికృష్ణ 68వ జయంతిని పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నందమూరి యువసేనా జిల్లా కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకుడు ఉప్పలపాటి గోపాలకృష్ణ, చిలకల వెంకన్న, మచ్చ సైదులు, నుసుం నగేష్, దాసరాజు జయరాజు, చవల వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, ఇండ్ల గణేష్, దాసోజు కాంతాచారి, లింగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ప్రార్థనలు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డి అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లాలోని తొర్రూరు దగ్గరలో ఉన్న అన్నారం షరీఫ్ దర్గాలో 20 మంది జిట్టా అభిమానులతో కలిసి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి అమ్మ కీ.శే జిట్టా రాధమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థన (ఫాతేహా) చేశామని తెలిపారు. అనంతరం భక్తులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు:** రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 9వ నెల నిత్యవసర సరుకులను సెప్టెంబర్ 1న మున్సిపాలిటీలోని నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు , ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ మాట్లాడుతూ నిరుపేదలకు నిత్యవసర సరుకులను అందజేయడంతో పాటు సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శవతంగా జీవిస్తూ ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్ ,బోడ విజయ్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం ఇడికూడ గ్రామానికి చెందిన ఇరిగి కృష్ణ కుమార్ ఇటీవల కాలంలో గుండె పోటుతో మరణించడంతో తనతోటి బోర్‌వెల్ డ్రైవర్లు మృతుడు కృష్ణకుమార్ కుటుంబానికి 42,500రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు.

# ఎస్సి న్యాయవాదులపై వివక్షకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఎస్సి న్యాయవాదులపై వివక్షకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ దేవరకొండ కోర్టులో నూతనంగా సీనియర్‌ద సివిల్ కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా బార్ ప్రెసిడెంట్, కార్యదర్శి ఎస్సి న్యాయవాదులపై వివక్ష చూపిస్తూ, కనీసం వారిని వేదికపైకి పిలవకపోవడం, మిగతా న్యాయవాదుల లాగా వారికి అవకాశం కల్పించకపోవడం చూస్తుంటే కావాలనే ఎస్సి న్యాయవాదులపై వివక్ష చూపిస్తున్నారని స్పష్టంగా కనిపిస్తుందని దీనిపై వివరణ కోరగా ఇప్పటి వరకు ఎలాంటి సమాధానం రాకపోగా, పైగా వారిపై నిందలు వెయ్యడం చేస్తున్నారని అన్నారు. కోర్టును మేం తెచ్చుకున్నాం, మేం డబ్బులు ఖర్చు పెట్టుకున్నాం, మాఇష్టం వచ్చినట్లు మేము చేసుకుంటాం అడగడానికి మీరెవరు, వాళ్లకేం సంబంధం అని మాట్లాడుతున్నారని తెలిపారు. కోర్టు పరిధిలో కార్యక్రమం నిర్వహించుకుంటూ కనీసం న్యాయవాదులకే సమాచారం ఇవ్వకుండా, పైగా వారికి ఏమి సంబంధం లేదు అనే భావనతో ఉన్నారని తెలిపారు. దీనిపై త్వరలో సంబంధిత అధికారులను కలిసి విన్నపిస్తాం అని అన్నారు. నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు వస్కుల శ్రీనివాస్,రామస్వామి, సురేష్, జున్నిద్దయ్య తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/డిండి:** ప్రజలు, విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా సంబంధిత అధికారి దుర్గయ్య తెలిపారు. సోమవారం డిండి మండలంలోని చెరుకుపల్లి, కేజీబివి డిండి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని నిల్వ ఉంచకుండా రోజు రోజు వాడుకోవాలని, నీటిని నిల్వ ఉంచొద్దని, కాచిన నీటిని తాగాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. శైలి, కేజీబివి ఎస్‌వో లక్ష్మి, ఏఎన్ఎంలు సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/డిండి:** మండలంలో హౌస్ టూ హౌస్ సర్వేను పకడ్బందీగా చేయాలని ఆర్డీవో శ్రీరాములు సూచించారు. సోమవారం ఆర్డీవో శ్రీరాములు ఓటర్ సర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుండ్లపల్లి మండలంలో మండల హెచ్ టూ హెచ్ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటి రాగ్యానాయక్, ఆర్ఐలు శ్యాంనాయక్, నర్సింహా, జూనియర్ అసిస్టెంట్‌లు దవలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ః** మేడ్చల్ లో ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో జరిగిన తెలంగాణ స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో నల్లగొండ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు.సీనియర్ 120 విభాగంలో అభి రామ్ రజత పతకాన్ని, సబ్ జూనియర్ 59 విభాగంలో షేక్ మొహబూబ్ సుభానీ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అష్రఫ్ అహ్మద్ క్రీడాకారులు ఉన్నారు.

## పులిచింతల ప్రాజెక్టులో వింత చేప

**ప్రజాపక్షం/చింతలపాలెంః** మండలంలోని పులిచింతల ప్రాజెక్టులో అరుదైన మత్స్య్ జాతికి చెందిన చేప సోమవారం ప్రత్యక్షమైంది. మండలకేంద్రానికి చెందిన రామాచారి ప్రాజెక్టు చూసేందుకు వెళ్లి వస్తుండగా ఈ చేప రోడ్డు మీద పడి ఉండటం గమనించాడు.వింతచేపగా భావించి స్థానిక మత్స్యకారులకు చూపాడు. ఉష్ణమండలాలలో పెరిగే సక్కర్ మౌత్ క్యాట్ ఫిష్‌ను దయ్యం చేపగా పిలుస్తారని వారు తెలిపారు.తోటి చేపలను ఆహారంగా తీసుకుంటుందని మత్స్యకారులు తెలిపారు. మన ప్రాంతంలో అది అరుదుగా లభిస్తుందని, వరదలకు నీటిలో కొట్టుకుని వచ్చి ఉంటుందని తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/గుండాల:** మహిళా స్వయం సహాయక సంఘాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం నూనెగూడెం గ్రామంలోని అరుణోదయ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో గుండాల ఏపిఎం అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయమై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాద్యులపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్‌కు ఫోన్ ద్వారా కోరారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 ఆర్థిక సహాయం, రూ. 500లకే గ్యాస్, ఐదు లక్షల బీమా సౌకర్యం అమలు చేస్తామని 2024 ఫిబ్రవరి 27న గైడ్‌లైన్స్ నిదులు విడుదల చేసినప్పటికి ఇంతవరకు అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే వారిని చైతన్యం చేసి రాబోయే కాలంలో మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తాండ్ర భాస్కర్,మహిళా సంఘాల నాయకులు రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## 4న నిరసన దీక్ష ను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ః** ఎస్‌సి వర్గీకరణ ఫై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఈనెల 4వ తేదీన అన్ని జిల్లాలలోని కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టే నిరసన దీక్ష కార్యక్రమానికి మాలలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి మాల మాల ఉపకులాల ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే నిరసన దీక్షకు రావాలని ఆయన పిలుపునిచ్చారు , భవిష్యత్ తరాలకు మంచి పునాది వేయాలని దీనికి అందరూ ఐక్యమత్యం కావాలని ఆయన సూచించారు.మాల మహానాడు సీనియర్ నాయకులు తలమల్ల యాదగిరి మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణలో ఇంకా ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేకంగా పోరాటం చేయవలసి వస్తే మాలలందరూ ప్రాణాలైనా అర్పిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేకల సైదులు,మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి, తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, అద్దంకి రవీందర్, సంద యాదగిరి, కట్ట శ్రీనివాస్, గండమల్ల శ్రీను, యనమల్ల పురుషోత్తంలు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన చెక్ డ్యాంకు పూజలు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కొరటికల్ బిక్కెరు వాగులో ఇటీవల నూతనంగా నిర్మించిన చెక్ డ్యాం నీటితో నిండి అలుగు పోస్తుండడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగమ్మ తల్లికి పూలు పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య స్థానిక ప్రజలు రైతుల అవసరాన్ని గుర్తించి రూ.4 కోట్ల 61 లక్షల నాబార్డ్ నిధులతో సకాలంలో చెక్ డ్యాంను పూర్తి చేయించడం అది నేడు నీటితో నిండు కుండలా నిండుకొని భూ గర్భ జల మట్టాన్ని పెంచడం చాలా ఆనందంగా ఉందని ఇక్కడి స్థానిక రైతులు ప్రజలకు త్రాగు, సాగు నీటి కొరత తీర్చేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి డిఈ సునీల్ ప్రసాద్, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, ఏఈ వెంకటరమణ, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భారీగా కురుస్తున్న వర్షాల వల్ల దెబ్బతిన్న పోచంపల్లి టు నారాయణగిరి రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలని పివైఎల్ నాయకులు సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎడతెరిపి లేని వర్షాలతో రోడ్స్ పంట పొలాలు పూర్తిగా కోతకు గురై ధ్వంసం అయ్యాయని చుట్టుప్రక్కల గ్రామాలైన పిల్లాయిపల్లి, జగత్ పల్లి తదితర గ్రామాలకు పోవాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే దెబ్బతిన్న రోడ్డును మరమత్తు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్ చేశారు. తెగిపోయిన నారాయణగురి రోడ్డును పీవైఎల్ బృందం పరిశీలించి ఈ సందర్భంగా నాయకులు పోచంపల్లి నుండి నారాయణగిరికి పోవడానికి ఈ రోడ్డు తప్ప మరి దారి లేదన రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలు ఆగిపోయాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం,అధికారులు స్పందించి ప్రజల అసౌకర్యాన్ని పరిష్క రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్.బాల్ రెడ్డి,ఏనుగు సీన్ రెడ్డి,సామల సత్తిరెడ్డి,శ్రీకాంత్,ఏనుగు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి వరి రైతులు ముందుజాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మర్రిగూడః** అధిక వర్షాలతో పత్తి వరి రైతులు చీడ పీడలు ఆశించే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు బి వేణుగోపాల్, వి ఈవో, విజయ్ కుమార్ సూచించారు.సోమవారం మండల పరిధిలోని వట్టి పల్లి గ్రామంలో తెగులు సోకిన పత్తి చేనును క్షేత్రస్థాయిలో పరిశీలించి పొలములో నీటిని బయటికి తీసి కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు లీటర్ నీటికి మరియు యూరియా రెండు గ్రాములు, లేదా పొటాషియం నైట్ రేట్ 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసినట్లయితే అధిక వర్షాల చేత వచ్చిన తెగులును అరికట్టవచ్చని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో పత్తి రైతు బిక్షం ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/మునుగోడుః** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మురళి గ్రామస్తులకు సూచించారు.సోమవారం మునుగోడు మండలంలోని సింగారం గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో సందర్శించారు అద్వాన్నంగా ఉన్న మురుగునీటి కాలువను పరిశీలించి వెంటనే కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో సిబ్బంది కొరత ఉన్నందున మునుగోడు నుండి ఆరుగురు పారిశుద్ధ్య సిబ్బందిని గ్రామానికి పంపిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోడ్ల వెంట చేతచేదారాన్ని తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. చౌరస్తాలో శిథిలావస్థలో ఉన్న పాత ఇంటి గోడలను స్వచ్ఛందగా తొలగించివేయాలని ఇంటి యజమాని కి సూచించారు గ్రామంలోని మురుగునీటితో పాటు వరదనీరు ఊరు అవతలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డీపీఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ స్వరూపారాని, పంచాయతీ కార్యదర్శి గీత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



ప్రజాపక్షం/మర్రిగూడః ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ వైద్య అధికారులు సిబ్బందికి సూచించారు మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వాళ్ళకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరాతీశారు ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వివరించాలని సూచించారు ఎవరు కూడా వారి పట్ల అసహ్యించుకోవడం దూషించడం లాంటివి చేయకూడదని సూచించారు.అనంతరం సీజనల్ డిసీజెస్ పై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఆసుపత్రి అంబులెన్స్ కండిషను తానే స్వయంగా నడిపి పరీక్షించారు. రోగులకు అందుతున్న సేవల మీద సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్వో డా కేస రవి, డా దీపక్,డా శంకర్,డా సుమన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజానీకాన్ని ఆదుకోవాలి



ప్రజాపక్షం/కోదాడః తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజానీకాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధి,చిలుకూరు మండలం నారాయణపురం చెరువు గండిని పరిశీలించి ఆయన మాట్లాడారు. తుఫాన్ కారణంగా పేద ప్రజల ఇండ్లు కూలిపోయాయని ప్రభుత్వం వెంటనే ఇండ్లు కట్టించాలని కోరారు.వరదల కారణంగా కొట్టుకపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం వెంటనే ప్రకటించాలన్నారు. వరద బాధిత కుటుంబాలకు సహాయ చర్యలను ముమ్మరం చేయాలన్నారు. అధికారులందరూ అప్రమత్తం అయి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.పేదల పక్షాన సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, లతీఫ్, మండవ వెంకటేశ్వర్లు, శ్రీను,కొండలు పాల్గొన్నారు.

## కోర్టును పరిశీలించిన జిల్లా జడ్జి



ప్రజాపక్షం/కోదాడః రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో స్థానిక కోర్టు లోపలికి వరదనీరు చేరడంతో పలు కేసులకు సంబంధించిన ఫైల్స్ తడిసి ముద్దయ్యాయి. కాగా సోమవారం సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి జడ్జి శ్యాంకుమార్‌తో కలసి కోర్టును సందర్శించి తడిసిన ఫైల్స్‌ను పరిశీలించారు.భారీ వర్షాల నేపథ్యంలో కోర్టు భవనంలోకి వరద నీరు చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోర్టు సిబ్బందికి సూచించారు.కోదాడ కోర్టులో నెలకొన్న పరిస్థితులను హైకోర్టు దృష్టికి తీసుకవెళ్లానని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్,అడిషనల్ జూనియర్ జడ్జి భవ్య,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, శరత్ బాబు,ఉయ్యాల నరసయ్య,మంద వెంకటేశ్వర్లు,నవీన్ కుమార్,కోడూరు వెంకటేశ్వర్లు, అబ్దుల్‌రహీం, పాషా, కరీముల్లా, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవాలి ...

ప్రజాపక్షం/మిర్యాలగూడ: రాష్ట్రంలో కురుస్తున్న వరదల కారణంగా నిరాశ్రయులైన నిరుపేదలను, మృతిచెందిన బాదిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీరయ్య అన్నారు. సోమవారం పట్టణంలో సీపీఎం జిల్లా స్థాయి ప్లీనరీ సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఆయన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. వరదల కారణంగా రాష్ట్రంలో 18 మంది మృతిచెందారని, అనేక మంది నిరాశ్రయులుగా మిగిలారని వారందరిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రైతు భరోసా నిధులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి అకౌంట్‌లో నగదు జమా చేయాలన్నారు. అదే విధంగా కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. అదేవిధంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సాగర్ ఎడమకాల్వ కట్టను ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేపట్టి గండ్లు పడకుండా చూడాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈనెల 17వ రకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున, ప్రమీల, లక్ష్మీనారాయణ, ప్రభావతి, సయ్యద్‌హాశం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ ః ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఈ సంవత్సరం గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాలపై ఏర్పాటు చేసిన శాంతి కమిటీసమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ, పీస్ కమిటీ సభ్యులు ,అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ తరపున ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఏవైనా సంఘటనలు జరిగినట్లయితే 100 నంబర్ కు డయల్ చేయాలని ,ప్రతి మండపానికి ఒక కానిస్టేబుల్ ను తమ తరపున ఏర్పాటు చేస్తామని ఉత్సవాల సందర్భంగా గంజాయి, మత్తు పదార్థాలు, చీఫ్ లిక్కర్ వంటివి తాగి ఎక్కడైనా గొడవ చేస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను జిల్లా ప్రజలు ప్రశాంతత వాతావరణం లో ఉత్సవపూర్వకంగా జరుపుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా మత సామ్రాస్యలకు ప్రతీక అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి పూర్ణ చంద్ర,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డి ఎఫ్ ఓ రాజశేఖర్,పీస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ హాఫీజ్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోలి మధుసూదన్ రెడ్డి ,ఎంఐఎం అధ్యక్ష్యులు ఖలీల్ ,ఉత్సవ కమిటీ అధ్యక్ష్యులు కర్నాటి విజయకుమార్ లక్ష్మీనారాయణ ,గుడిపల్లి లక్ష్మి, మాదగోని శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ః తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నల్గొండ పట్టణంలో మెడికల్ కాలేజ్ లో పనిచేస్తున్న సానిటేషన్ ,సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని చేపట్టిన నిరవధిక దీక్ష సోమవారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని మెడికల్ కాలేజీల్లో కాంట్రాక్టర్లను మార్చి వేతనాలను రూ.15.600 పెంచారని, కానీ తమకు రూ.6 వేలు మాత్రమే ఇస్తూ, అవి కూడా గత మూడు నెలలుగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పిఎఫ్ ఈఎస్ఐలను సకాలంలో కట్టలని, ఉద్యోగ భద్రత కల్పించి ఆర్డర్ కాపీలను ఇవ్వాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసినా న్యాయం జరగలేదని వాపోయారు. ఇకనైనా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది రాజు,అండాలు, మంగమ్మ, విజయ లక్ష్మి, రజిత, శిల్ప, బి. జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## 4న విద్యుత్ సౌదా ముట్టడి, మహాధర్నా



ప్రజాపక్షం/భువనగిరి: సెప్టెంబర్ 4వ తేదీన విద్యుత్ సౌదా ముట్టడి మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తునట్లు యాదాద్రి జిల్లా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొబ్బిలి మురళి తెలిపారు. సోమవారం భువనగిరిలో సర్కిల్ ఆఫీస్ ఆవరణలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ, సన్నాహక సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసి, బీసీలకు విద్యుత్ సంస్థలో కల్పించిన పదోన్నతులను తెలంగాణ ప్రభుత్వం ఆదేశం, హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తరువు నుండి నష్టపోయిన బీసీ మరియు ఓసి ఉద్యోగులకు పదోన్నతులను కల్పించాలని చెప్పారు. అదేవిధంగా విద్యుత్ సంస్థలో అన్ని కేడర్లలో నేరుగా నియమింపబడుతున్న ఉద్యోగులను సీనియార్టీ మెరిట్ ఆధారంగా సర్వీస్ రెగ్యులేషన్ 26(ఏ) పార్ట్11 తెలంగాణ స్టేట్ సబ్ ఆర్డినేటర్ రూల్స్ 33(బి),36(ఐ) హైకోర్టు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రకటించాలని కోరారు. విద్యుత్ సంస్థలో పనిచేసిన ఆర్టిజన్ కార్మికులకు ఏపీ రూల్స్‌ను వర్తింపజేసి అర్హత ఆధారంగా పదోన్నతులు కల్పించాలని ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్స్ పెట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సీనియర్ అకౌంట్ ఆఫీసర్ బాలచంద్రుడు, ముఖ్యఅతిథిగా పాల్గొని సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓసి నాయకులు భూపాల్ రెడ్డి, బీసీ నాయకులు మహిళా నాయకులు విజయ రెడ్డి, శ్రీదేవి, రవి కుమార్, వెంకటేష్, సిద్ధి లింగం, బి.నరసింహ, సబ్ ఇంజనీర్లు మానస, ఉమా, అలాగే సర్కిల్ ఆఫీస్‌కి సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## వర్క్ అడ్జెస్‌మెంట్‌ను ఉపసంహరించుకోవాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: తుంగతుర్తి మండలంలో అమలు చేస్తున్న వర్క్ అడ్జెస్‌మెంట్‌ను ఉపసంహరించుకోవాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమవారం జిల్లా విద్యా శాఖ అధికారి కె అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని పని చేస్తున్న 11 మంది స్కూల్ అసిస్టెంట్‌లను మూడు రోజులు వారి పాఠశాలలో మరో మూడు రోజులు ఇతర పాఠశాలలో పని చేయాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా పాఠశాలల్లో వెళ్లేందుకు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఏ మండలంలో లేని విధంగా తుంగతుర్తి ఒక్క మండలంలో వర్క్ అడ్జెస్‌మెంట్ ఏర్పాటు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రేపాక లింగయ్య, జె చంద్రశేఖర్, ఎన్ సోమయ్య, హరిప్రసాద్, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: భువనగిరి ఎల్ఐసి కార్యాలయంలో భారతీయ జీవిత బీమా 68వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఋఅనంతరం బ్రాంచ్ మేనేజర్ బలరాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమని ప్రజలు ప్రస్తుతం వాళ్ళంతట వాళ్లే అవగాహన కల్పించుకొని పాలసీలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, అధ్యక్షులు కూర వెంకటేష్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు గారు ఏవో శ్రీమతి బాను గారి తో పాటు స్టాప్ నాయకులు బోడ కృష్ణయ్య కొప్పు వెంకటేశం వినోద్, భగవంతు, లియాఫీ జోనల్ నాయకులు అన్నం వీరారెడ్డి, బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్, డివిజన్ నాయకులు అబ్బగాని వెంకట్, ఎదునూరి మల్లేష్, పెంట చంద్రమౌళి, నమిలే రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ ఉద్యోగుల జీతాలు పెంచాలి



ప్రజాపక్షం/ రామన్నపేట: ఆరోగ్య శ్రీ ఉద్యోగుల జీతాలు పెంచాలని, క్యాడర్ మార్చాలని భోజన విరామ సమయంలో సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ సిబ్బంది మాజీ సీఎం వైఎస్ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెం. 60 ప్రకారం రూ.22,700 జీతం అందించాలన్నారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి నేరుగా ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ద్వారానే జీతాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మంద చంద్రయ్య, జాల సత్యనారాయణ, సలబద్రి, మహేందర్‌లు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ధర్నా



ప్రజాపక్షం/భువనగిరి: డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక వసతులు త్వరగా కల్పించి లబ్దిదారులకు వెంటనే ఇండ్లను అందజేయాలని అఖిలపక్షం, డబుల్ బెడ్ రూం లబ్దిదారుల పరిరక్షణ సమితి భువనగిరి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీసును ముట్టడించి ధర్నా చేశారు.లబ్ధిదారుల సొంతింటి కల కలగానే ఉందని పేర్కొన్నారు. ఈ కార్య కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు ఆబోతుల కిరణ్ కుమార్, ఎనబోయిన ఆంజనేయులు, రత్నపురం బలరాం, మాయ కృష్ణ, ఏషాల అశోక్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.